


**నేడు సిఎం రేవంత్‌రెడ్డి రాక... ఏర్పాట్లు పరిశీలించిన కలెక్టర్**


ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

శనివారం | 06 డిసెంబరు , 2025 | పేజీలు : 04


# పరిమితికి మించి ఖర్చులు పెట్టొద్దు

### అభ్యర్థులు ఎన్నికల నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలి

### జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్




**ప్రజాపక్షం/సూర్యాపేట (సూర్యాపేట రూరల్) :** అభ్యర్థులు ఎన్నికల నియమాల పట్ల అవగాహన పెంచుకోవాలని జిల్లా ఎన్నికల సాధారణ పరిశీలకులు రవి నాయక్ తెలిపారు. మొదటి విడతలో గ్రామ పంచాయతీ ఎన్నికలు జరగనున్న సూఆర్యపేట మండల పరిధి గ్రామ పంచాయతీ ఎన్నికల గ్రామాలలో కరారైన సర్పంచ్, వార్డు అభ్యర్థులకు శుక్రవారం సూర్యాపేట మండల పరిషత్ కార్యాలయం నందు ఎన్నికల నియమావళి పట్ల, ఖర్చుల నిర్వహణ, ప్రచారము, సమయపాలన అంశాలపై అవగాహన కల్పించారు. అభ్యర్థులకు సూచనలు, నియమ నిబంధనలతో కూడిన పుస్తకాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బరిలో నిలిచిన అభ్యర్థులు క్రమశిక్షణ కలిగి ఉండాలని, తప్పులు జరగకుండా చూసుకోవాలని సూచించారు. పరిమితికి మించి ఖర్చులు పెట్టవద్దని ప్రతి దానిని ఎన్నికల పరిశీలకులు గమనిస్తూ ఉంటారని స్పష్టం చేశారు. అనంతరం జిల్లా ఎస్‌పి కె నరసింహ మాట్లాడుతూ ఎన్నికల నిబంధనలను ఉల్లంఘిస్తే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికల బరిలో అంతా సొంత ఊరు వారి ఉంటారు కాబట్టి వ్యక్తిగత విమర్శలు చేసుకోవద్దని సూచించారు. ప్రచార సమయంలో ఒకరికొకరు ఎదురుపడి సమస్యలు తెచ్చుకొని గొడవలకు పాల్పడవద్దని హెచ్చరించారు. ఫలితాల అనంతరం విజయోత్సవ ర్యాలీలకు అనుమతులు లేవని ఎవరూ కూడా విజయోత్సవ ర్యాలీలు నిర్వహించకూడదని తెలిపారు. బాణాసంచా పేల్చడం, డిజెలు ఉపయోగించడం నిషేదమన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట డివిజన్ ఆర్‌డిఓ వేణుమాధవ్, సూర్యాపేట రూరల్ సిఐ రాజశేఖర్, తహశీల్దార్ కృష్ణయ్య, రూరల్ ఎస్ఐ బాలు నాయక్, మండలాధికారులు, ఎన్నికల విధుల సిబ్బంది పాల్గొన్నారు.



# భారీ ర్యాలీతో సిపిఐ అభ్యర్థి రంగారెడ్డి నామినేషన్

**ప్రజాపక్షం/దేవరకొండ:** నల్గొండ జిల్లా దేవరకొండ మండలం పడమటిపల్లి గ్రామంలో కాంగ్రెస్ బలపరిచిన సిపిఐ సర్పంచ్ అభ్యర్థిగా పల్లా రంగారెడ్డి, ఆయనతో పాటు వార్డు సభ్యుల గెలుపును కాంక్షిస్తూ శుక్రవారం నామినేషన్ సందర్భంగా భారీ గా తరలివచ్చిన సిపిఐ, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి గ్రామంలో అమర వీరుల స్థూపానికి నివాళుల ర్పించి నామినేషన్ దాఖలుకు భారీ ర్యాలీతో వెళ్లి నామినేషన్ దాఖలు చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు పల్లా నర్సింహారెడ్డి, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్‌రెడ్డి, ప్రజానాట్యమండలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పల్లె నర్సింహ, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు, యాదయ్య, గోవర్ధన్, కాంగ్రెస్ నాయకులు రవీందర్‌రెడ్డి, భూపతిరెడ్డి, వెంకటయ్య, యాదయ్య పాల్గొన్నారు.



# గ్లోబల్ సమ్మిట్‌కు రావాలని ఎపి సిఎం చంద్రబాబు నాయుడుకు ఆహ్వానం

**ప్రజాపక్షం/యాదాద్రి :** తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కి రావాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని తెలంగాణ రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫి శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, డీసీసీ అధ్యక్షుడు బీర్ల అయిలయ్యలు ఆహ్వానించారు. శుక్రవారం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని వారు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ డిసెంబర్ 8, 9 తేదీల్లో హైదరాబాద్ ఫ్యూచర్ సిటీలో జరుగనున్న తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్ 2025కు తెలంగాణ రాష్ట్రం తరఫున అధికారిక ఆహ్వానం అందజేశారు. దావోస్ ఆర్థిక ఫోరం నమూనాలో నిర్వహిస్తున్న ఈ గ్లోబల్ సమ్మిట్కు ప్రపంచ, జాతీయ స్థాయి పరిశ్రమల నేతలు, వ్యాపార సంస్థలు, ఆర్థిక నిపుణులు, విధాన రూపకర్తలు పాల్గొననున్నట్లు ఆంధ్రప్రదేశ్ సిఎంకి వివరించారు. ఇదే సందర్భంలో యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మి నరసింహ స్వామిని దర్శించుకోవాలని ముఖ్యమంత్రి చంద్రబాబుని బీర్ల అయిలయ్య కోరగా జనవరిలో లక్ష్మి నరసింహస్వామిని దర్శించుకుంటామని తెలుపడం జరిగిందన్నారు.

# ఎన్నికల బంధం

### పోటీపడుతున్న వారిని బుజ్జగిస్తున్న బంధువులు

### బంధువుల గెలుపు కోసం దూరం నుంచి వచ్చి ప్రచారం

**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ఇలా పంచాయతీ ఎన్నికల్లో కుటుంబ సభ్యుల సమన్వయం, పెద్దల జోక్యం, అన్నదమ్ములు విడిపోవద్దనే ఆలోచనతో వేసిన నామినేషన్లు ఉపసంహరించుకుంటున్నారు. అదే విధంగా పోటీ చేసేవారిలో గిట్టనివారు ఉంటే బరిలోకి దిగి నువ్వానేనా అన్నట్లు పోటీ పడుతున్నారు. పంచాయతీ ఎన్నికల్లో ప్రతీ ఓటు కీలకంగా మారుతుంది. దీంతో ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు ఎత్తులు, పైఎత్తులు వేస్తున్నారు. అయితే గ్రామాల్లో గెట్ల పంచాయితీ, కుటుంబ కలహాలతో సుదీర్ఘ కాలంగా విడివిడిగా ఉన్న అన్నదమ్ములు, అక్కాచెల్లెళ్లు, మామ అల్లుండ్ల మధ్య అంతరాలు తగ్గుతున్నాయి. పోటీ చేసిన అభ్యర్థులు కుటుంబ సమేతంగా వారి ఇళ్ల వద్దకు వెళ్లి తమకు మద్దతు ప్రకటించాలని బతిమిలాడుతున్నారు. ఇరువర్గాలకు కావాల్సిన బంధువులను మధ్యలో పెట్టి రాయబారాలు పంపుతున్నారు. దీంతో ఇప్పటి వరకు శత్రువుగా చూసిన వారు కూడా ఇంటికి వచ్చి మద్దతు అడగడంతో భేషజాలు విడిచిపెట్టి బంధుత్వాలను నెమరు వేసుకుంటున్నారు. ఒకరి గెలుపుకోసం మరొకరు ప్రచారంలోకి దిగుతున్నారు.

పంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థి గెలుపుకు మద్దతు తెలిపిన పార్టీలకే కాకుండా, బంధువులకు కూడా ప్రతిష్టాత్మకంగా మారింది. తమ అన్న, తమ్ముడు, బాబాయ్, మామ, అల్లుడు పోటీలో ఉండి ఓడిపోతే గ్రామంలో పరువు పోతుందని, ఇప్పటి వరకు గ్రామంలో ఉన్న పట్టు పోతుందనే ఆలోచనతో ఉన్నారు. ఇందుకోసం తమ బంధువులను గెలిపించుకునేందుకు హైదరాబాద్, వరంగల్ మొదలైన ప్రాంతాల్లో నివాసం ఉండేవారు కూడా పల్లె బాట పడుతున్నారు. తమ అనుచరులను గెలిపించుకునేందుకు ఆర్థిక సాయం కూడా చేస్తూ గెలిచితీరాలి. ఎంత ఖర్చు అయినా పర్వాలేదు అన్నట్లు వ్యవహరిస్తున్నారు.



## వియన్ జీవితం స్ఫూర్తిదాయకం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత, పీడిత తాడిత పేద ప్రజల హక్కుల కోసం తన జీవితాంతం పోరాటం చేసిన మల్లు వెంకట నరసింహారెడ్డి (వియన్) జీవితం స్ఫూర్తిదాయకమని సిపిఎం జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున్ రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని ఎంవిఎన్ భవన్‌లో వియన్ 21వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సభలో మట్టిపెల్లి సైదులు, కోట గోపి, వెల్పుల వెంకన్న, ఎల్గూరి గోవింద్, బెల్లంకొండ వెంకటేశ్వర్లు, మేకనబోయిన శేఖర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నామినేషన్లు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని అమ్మనబోలులో ఆబిద్ నగర్, అమ్మనబోలు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులు నాయిని అమరావతి రాంచంద్రారెడ్డి, మామిడాల నర్సమ్మ మల్లయ్యలు నామినేషన్లు డప్పు చప్పులతో, మహిళల కోళాటాల నడుమ అత్యంత అట్టహాసంగా బారీ ర్యాలీగా వెళ్ళి నామినేషన్లు వేశారు. ఈ కార్యక్రమంలో బీస క్రిష్ణం రాజు, నాయిని రామచంద్రారెడ్డి, కోల క్రిష్ణ, బీస భిక్ష పతి, కోల బాలరాజు, యెగమాటి వెంకట్ రెడ్డి, సంగు రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మాటూర్ కాంగ్రెస్ అభ్యర్థిగా నన్నే సిద్దులు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని మాటూరు కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అబ్యర్థి జన్నె సిద్దులు నామినేషన్ వేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ రాష్ట నాయకులు ఎల్లంల సంజీవ రెడ్డి, మాటూరి గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు , గ్రామా ప్రజలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అంబాల బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా జక్కుల రాణి యాదయ్య నామినేషన్

**ప్రజాపక్షం/గుండాల;** యాదాద్రి భువనగిరి జిల్లా గుండలా మండలం అంబాల గ్రామ బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థిగా శుక్రవారం జక్కుల రాణి యాద య్య భారీ ర్యాలీగా తరలి నామినేషన్‌ను దాఖలు చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గ్రామ అభివృద్ధికి తన వంతుగా కృషి చేసి ఉత్తమ గ్రామ పంచాయతీగా అంబాలను తీర్చిదిద్దుతానన్నారు. ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని నేరవేర్చడమే లక్ష్యంగా పనిచేస్తానని, తనను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అన్నారు.



## గడ్డిపల్లిలో ప్రకృతి వ్యవసాయంపై కిసాన్ మేళా



**ప్రజాపక్షం/గరిడేపల్లి:** కృషి విజ్ఞాన కేంద్రం గడ్డిపల్లిలో శుక్రవారం ప్రపంచ మృతిక దినోత్సవ కార్యక్రమంలో భాగంగా ప్రకృతి వ్యవసాయంపై కిసాన్ మేళాను ఏర్పాటు చేసినట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్‌రెడ్డి, కెవికె సీనియర్ సైంటిస్ట్ అండ్ హెడ్ ఇన్‌ఛార్జి డి. నరేష్ లు తెలిపారు. ఈ మేళాలో రైతులకు ఉపయోగపడే ప్రకృతి వ్యవసాయాన్ని తిలకించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నేలను పరిక్షించుకోవాల్సిన ఆవశ్యకతపై ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక దృష్టి సారిస్తున్నారి అన్నారు. ఆరోగ్యకరమైన నలలు ఆరోగ్యకరమైన నగరాలకు పునాది, భవిష్యత్‌కు నాంది అన్నారు. రైతులు సేంద్రియ ఎరువులు, జీవ సంబంధ పురుగు మందులు, పచ్చిరొట్ట, జీవన ఎరువులు ఉపయోగించాలన్నారు. సమగ్ర వ్యవసాయ పద్దతులను పాటించి నేలకోతను అరికట్టాలని, నీటి వినియోగాన్ని సమర్ధవంతంగా చేపట్టాలని, భూసార పరీక్షల ఫలితాల ఆధారంగా ఎరువులు వాడాలని, నేలను కప్పి ఉంచే పద్దతిని అనుసరించాలన్నారు. అలాగే పంట మార్పిడి, అంతర పంటల సాగు విధానాల కొనసాగింపుతో నేల కోతను అరికట్టవచ్చని, రసాయనక ఎరువుల వాడకాన్ని తగ్గించి సేంద్రియ ఎరువులు వాడాలన్నారు. రైతులు ఒకే రకమైన పంటలు వేసుకోకుండా సమగ్ర వ్యవసాయ విధానాలను పాటిస్తూ అధిక దిగుబడులు సాధించవచ్చని తెలిపారు. ఈ మేళాలో పాల్గొన్న వారితో నేలపరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. సేంద్రియ వ్యవసాయం చేసే రైతులకు సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు సిహెచ్ నరేష్, ఎ.కిరణ్, అక్షిత్‌సాయి, సుగంధి, నూతనకల్ మండల వ్యవసాయ అధికారి కె.మల్లారెడ్డి, కంప్యూటర్ ప్రొగ్రామర్ నరేష్, సూపరిండెంట్ ఉపేందర్, ఎం.సైదులు, ఇఫ్‌కో మేనేజర్ ఎం.వెంకటేష్, రైతులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఉన్నత పాఠశాలను తనిఖీ చేసిన ప్యానల్ బృందం



**ప్రజాపక్షం/హుజూర్‌నగర్:** పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను శుక్రవారం ఫ్యానల్ ఇన్స్పెక్షన్ టీం సభ్యులు తనిఖీ నిర్వహించారు. ఫ్యానల్ ఇన్స్పెక్షన్ టీం ఇన్‌ఛార్జి ఉపేందర్ ఆధ్వర్యంలో సబ్జెక్టుల వారిగా ఉపాధ్యాయుల తరగతి గది బోధన, విద్యార్థుల అభ్యసన సామర్ధ్యాలను, కమ్యూలేటివ్ రికార్డులను క్షుణంగా పరిశీలించారు. ఉపాధ్యాయులు బోధించే పాఠ్యాంశాల పాఠ్య ప్రణాళిక రికార్డులను పరిశీలించారు. పదవ తరగతి విద్యార్థులు ఇంటర్నల్ అసెస్మెంట్ రికార్డులను, ఆర్ట్ క్రాఫ్ట్ అంశాలను, విద్యార్థులు నేర్చుకున తీరును పర్యవేక్షించారు. పాఠశాలలో గల మౌళిక సదుపాయలు, సైన్స్, కంప్యూటర్ ల్యాబ్‌లో గల పరికరాలను తనిఖీ చేశారు. అనంతరం పాఠశాల మైదానంలో విద్యార్థుల క్రీడా సామర్ధ్యాలను పరిశీలించారు. విద్యార్థులకు అందించే మద్యాహ్న భోజన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. టాయిలెట్, మంచినీటి సౌకర్యాన్ని అందించే ఆర్‌వో ప్లాంట్ పనితీరును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తాతరాజు శ్రీనివాస్, ఫ్యానల్ ఇన్స్పెక్షన్ టీం ఇన్‌ఛార్జి ఉపేందర్, సభ్యులు ఉపేందర్, ఆనంద భాస్కర్, యం.సైదులు, జాఫర్, మారయ్య, సైదులు, అజాం బాబా, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ నుండి మల్లేష్ యాదవ్ సస్పెన్షన్



**ప్రజాపక్షం/మోటకొండూర్ :** మోటకొండూరు మండల మాజీ కాంగ్రెస్ అధ్యక్షుడు సిరబోయిన మల్లేష్ యాదవ్‌ను కాంగ్రెస్ పార్టీ నుండి 7 సంవత్సరాల పాటు టీపీసీసీ ఆదేశాల మేరకు సస్పెన్షన్ చేసినట్లు మండల పార్టీ అధ్యక్షులు గంగాపురం మల్లేష్ ప్రకటించారు. ఆయన శుక్రవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సిరబోయిన మల్లేష్ యాదవ్ గతంలో కూడ కాంగ్రెస్‌లో కొనసాగుతూ అంతర్గంతంగా బిఆర్ఎస్ పార్టీకి సహకరించి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల ఓటమీకి కారకులవ్వడమే కాకుండా ప్రస్తుత సర్పంచ్ ఎన్నికలలో కూడ బిఆర్ఎస్ అభ్యర్థికి బహటంగా సహకరిస్తున్నారనే నెపంతో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వం నిర్ణయం తీసుకున్నారని గంగాపురం మల్లేష్ తెలిపారు. మండలంలోని ఏ గ్రామంలో నైన పార్టీ అభ్యర్థులకు కాకుండా ఇతర పార్టీ అభ్యర్థులకు సహకరించేవారిని కూడ పార్టీ సస్పెన్షన్ చేస్తుందని గంగాపురం మల్లేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కొంతం మోహన్ రెడ్డి, ఇల్లందుల మల్లేష్, బుగ్గ కొమురయ్య, కంకల ఎలేందర్, రేగు శ్రీనివా స్, జూకంటి మధు, భూమండ్ల అశోక్, ఆలేటి ఉమేష్, బుగ్గ మహేష్, బాల్ధ సిద్ధులు, రాజు పాల్గొన్నారు.



## సాయిఈశ్వరచారి మరణానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలి

**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** రిజర్వేషన్ల విషయంలో బీసీలకు అన్యాయం జరిగిదంటూ హైద్రాబాద్‌లో పెట్రోల్ పోసుకోని సాయిఈశ్వరచారి ఆత్మబలి దానం చేసుకోవడం బాధాకరమని ఆయన మృతికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలే బాధ్యత వహించాలని బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద సాయిఈశ్వరచారి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. యువత సమాజానికి ఎంతో అవసరమన్నారు. సాయిఈశ్వరచారి మృతికి బీజేపీ, కాంగ్రెస్ పార్టీలే బాధ్యత వహించాలని, ఇది ఖచ్చితంగా ఈ రెండు పార్టీలు చేసిన హత్యేనని, ఇప్పటికైనా కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు దిగి వచ్చి సర్పంచ్ ఎన్నికలను వాయిదా వేయాలని, కాంగ్రెస్, బీజేపీలోని బీసీ నాయకులు, ఎమ్మెల్యే, ఎంపీలు తమ పదవులకు రాజీనామా చేయాలన్నారు. అదేవిధంగా సాయిఈశ్వరచారి కుటుంబానికి రూ.1కోటి ఆర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, ఎర్రబెల్లి దుర్గయ్య, బంటు కవిత, దొనేటి అశోక్, చిత్రం ఉమా ఈశ్వరచారి, రమేష్, ప్రభంజన్, మధు, నరేష్, రాంబాబు, శ్రీనివాస్, లక్ష్మ ణ్, హరీష్, శివ, సందీప్ తదితరులు ఉన్నారు.



## మండల పాస్టర్స్ నూతన కమిటీ ఎన్నిక

**ప్రజాపక్షం/మునగాల:** యేసుక్రిస్తు సేవ చేస్తున్న పాస్టర్స్ నూతన కమిటిని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులు బిషప్ డాక్టర్ జె.సుదర్శన్ ఆధ్వర్యంలో నూతన కమిటిని ఎన్నుకున్నారు. శుక్రవారం మండల పరిధిలోని విజయరాఘవపురం గ్రామంలోని పాస్టర్ గోదేశి రత్నరాజు చర్చిలో మండల కమిటిని కోదాడ నియోజకవర్గ పాస్టర్స్ ఫెలోషిప్ కోర్ కమిటి చైర్మన్ కె.శ్రావణ్‌కుమార్, నియోజకవర్గ ప్రెసిడెంట్ కె.జోసఫ్ ల ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల గౌరవ అధ్యక్షులుగా గోదేశి రత్నరాజు, అధ్యక్షులుగా ఆర్. సిల్వరాజు, ప్రధాన కార్యదర్శిగా ఎం.రాజేష్, కోశాధికారిగా వసంత్‌కుమార్, ఉపాధ్యక్షులుగా జె.పరిపూర్ణయ్య, జాయింట్ సెక్రటరీగా లాజరస్, ఎండి యాకుబ్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైస్ ప్రెసిడెంట్ ఆర్.ప్రకాశ్, మీడియా కన్వీనర్ జె జె సామ్యూల్‌సన్, సిహెచ్ అదాం, దేవిడ్‌రాజు, జె.లుకా పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/ మిర్యాలగూడ:** దామరచర్ల మండలం కల్లేపల్లి గ్రామానికి చెందిన పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మిర్యాలగూడ మండలంలోని కాల్వపల్లితండాకు చెందిన కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు బాదావత్ వనితప్రతాప్‌సింగ్ నాయక్‌తోపాటు పలువురు నాయకులు, కార్యకర్తలు ఆ పార్టీకి రాజీనామా చేసి శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, చింతరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి, మట్టపల్లి సైదయ్య యాదవ్, ఎండి.యూసుఫ్, కుందూరు వీరకోటిరెడ్డి, ఆంగోతు హాతీరాంనాయక్, పాచునాయక్ పాల్గొన్నారు.

## డ్రైడే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరం

**ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ :** డ్రై డే కార్యక్రమంలో ప్రజల భాగస్వామ్యం అవసరమని సూర్యాపేట శానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని 11వ వార్డులో డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దోమల పెరుగుదలను అరికట్టడం, ప్రజల్లో ఆరోగ్య అవగాహన పెంపొందించడం లక్ష్యంగా డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. డెంగ్యూ, వైరల్ ఫీవర్స్ నివారణకు ప్రతి ఇంట్లోనూ వారానికి ఒక్కరోజు డ్రై డే పాటించాలని కోరారు. ఇంటి పరిసరాల్లో నిల్వనీరు, ఖాళీ డబ్బాలు, ఉపయోగించిన టైర్లు, ఏసి ట్రేలు, కూలర్ నీరు వంటి చోట్ల దోమలు పెరిగే అవకాశం ఎక్కువ ఉందన్నారు. దీంతో ప్రజలంతా తమ ఇళ్ళలోని నిల్వ నీటిని పూర్తిగా తొలగించి, డ్రై డేలో పరిసరాలను శుభ్రంగా ఉంచాలని సూచించారు. అధికారులు ఇంటింటికి వెళ్ళి నిల్వ నీటి ప్రదేశాలను పరిశీలించి, దోమల వృద్ధిపై అవగాహన కల్పించారు. ప్రమాదకర ప్రాంతాల్లో బ్లీచింగ్, యాంటీ లార్వా ద్రావణం పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్ యేనేపల్లి యాదగిరి, వార్డు అధికారి కె నరేష్, జవాన్లు, పబ్లిక్ హెల్త్ వర్కర్స్, మున్సిపల్ పారిశుద్ధ్య సిబ్బంది పాల్గొన్నారు.





## స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు

**ప్రజాపక్షం/గరిడేపల్లి:** గ్రామపంచాయతీ ఎన్నికల్లో భాగంగా మండల పరిధిలోని అప్పన్నపేట గ్రామ పంచాయతీ స్వతంత్ర సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ పోలే కావ్య దాఖలు చేశారు. విద్యావంతులు, మేధావులు, ఓటర్లు కలిసి నన్ను ఆదరించి భారీ మెజార్టీతో గెలిపిస్తే గ్రామాన్ని అభివృద్ధి పదంలో నడిపి రాష్ట్రంలోనే ఉత్తమ గ్రామ పంచాయతీని తీర్చిదిద్దుతామన్నారు.

## బిఎస్‌పి అభ్యర్థులను గెలిపించాలి



**ప్రజాపక్షం/తుంగతుర్తి :** అంబేద్కర్ ఆశయ సాధన కోసం స్థానిక సంస్థల ఎన్నికల్లో బిఎస్‌పి అభ్యర్థులను గెలిపించాలని బిఎస్‌పి జిల్లా అధ్యక్షులు ఎర్రరాంబాబు కోరారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలో అంబేద్కర్ విగ్రహానికి తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు చెరుకుపల్లి లక్ష్మణ్, అన్నారం గ్రామ బిఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి కొమ్ము జయరాజుతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అన్నారం గ్రామం నుండి బిఎస్‌పి సర్పంచ్ అభ్యర్థిగా బరిలో నిలిచిన కొమ్ము జయరాజ్ యొక్క బ్యాగ్ గుర్తు కు ఓటువేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

## యువత ముందుకు పోవాలి




**ప్రజాపక్షం/తుంగతుర్తి :** తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు ఉమ్మడి నల్లగొండ జిల్లా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాత మల్లు వెంకట నరసింహారెడ్డి ఆదర్శంతో నేటి యువత ముందుకు పోవాలని సిపిఎం రాష్ట్ర సభ్యుడు కొలిశెట్టి యాదగిరి రావు కోరారు. శుక్రవారం మల్లు వెంకట నరసింహారెడ్డి 21వ వర్ధంతి సందర్భంగా తుంగతుర్తి మండల కేంద్రంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్రీనివాస్, తాటి విజయమ్మ, గడ్డం ఎల్లయ్య, సోమయ్య, విష్ణుమూర్తి, యాదగిరి పాల్గొన్నారు.

## తేర్యాల ఇండిపెండెంట్ అభ్యర్థిగా రమాదేవి బాలరాజు

**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూరు మండలంలోని తేర్యాలలో బిఆర్ఎస్, బిజేపి, సిపిఐ బలపర్చిన ఇండిపెండెంట్ అభ్యర్థిగా పంజాల రమాదేవి బాలరాజు డప్పు చప్పులతో బారీ ర్యాలీ తీస్తూ అమ్మనబోలులో నామినేషన్ దాఖలు చేశారు.



## ఆర్‌ఓలు నామినేష్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలి

### కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



**ప్రజాపక్షం/చింతలపాలెం :** అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఆర్‌ఓలు నామినేషన్ ప్రక్రియ సజావుగా జరిగేలా చూడాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. చింతలపాలెం, దొండపాడు, మేళ్లచెర్వు, రామాపురం గ్రామ పంచాయితీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన గ్రామ పంచాయితీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని కలెక్టర్ శుక్రవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రామాపురం క్లస్టర్‌లో రామాపురం, యతిరాజపురం తండ, రామాంజనేయ తండ, రేవూరు దొండపాడు క్లస్టర్‌లో దొండపాడు, వజినేపల్లి, గాంధీనగర్ తండ, పులిచింతల ప్రాజెక్ట్ కాలనీ అలాగే చింతలపాలెం క్లస్టర్‌లో చింతలపాలెం, గుడిమల్కాపురం, కొత్తగూడెం, ఎర్రకుంట తండ అలాగే మేళ్లచెరువు క్లస్టర్‌లో మేళ్లచెర్వు, వెల్లటూరు, వెంకట్రాంపురం, ఎర్రగట్టు తండ గ్రామాలకు సంబంధించిన సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నిక నిమిత్తం నామినేషన్ పత్రాలను స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నామినేషన్ పత్రాలలో ఏమైనా సందేహాలు ఉంటే ఏర్పాటు చేసిన హెల్ప్‌డెస్క్ ద్వారా అడిగి తెలుసుకోవాలని తప్పులు రాయకూడదని సూచించారు. జిల్లాలో మూడో విడత పంచాయితీ ఎన్నికలకు సంబంధించి శుక్రవారం చివరి రోజు కాబట్టి ఎక్కువ మంది అభ్యర్థులు నామినేషన్ వేసేందుకు వస్తున్నందున దానికి తగ్గట్లుగా అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా టోకెన్స్ జారీ చేసి ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసి నామినేషన్ పత్రాలు స్వీకరించాలని ఆదేశించారు. టి పోల్ యాప్‌లో నామినేషన్‌ల వివరాలను తప్పులు దొర్లకుండా జాగ్రత్తగా నమోదు చేయాలని సూచించారు. కలెక్టర్ వెంట తహశీల్దార్లు రాజేందర్ రెడ్డి, సురేందర్ రెడ్డి, ఎంపిడిఓలు ఆస్కర్ అలీ, రామచంద్రరావు, ఎంపిఓ భూపాల్‌రెడ్డి, ఆర్‌ఓలు ఉన్నారు.

## ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ సమాజానికి ఎంతో అవసరం



**ప్రజాపక్షం/చండూరు:** నేటి సమాజంలో ఆర్టిఫిషల్ ఇంటెలిజెన్సీ సమాజానికి ఎంతో అవసరం అని విద్యా , వైద్యం ,రక్షణ తో పాటు అనేక విభాగాలలో అత్యున్నత సేవలందిస్తుందని డాన్‌బోస్కో సంస్థల అధిపతి ఫాదర్ థామస్ సెంటియాగో అన్నారు. శుక్రవారం చండూరు డాన్‌బోస్కో కళాశాలలో శాస్త్ర సాంకేతిక రంగాలలో ,ఏ ఐ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ అనే అంశం పై వ్యక్తృత్వ పోటీల కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఫాదర్ థామస్ సెంటియాగో ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఆర్టిఫిషల్ ఇంటలిజెన్స్ మనుగడ దాని పనితీరు సమాజానికి ఉపయోగపడేవాటికి ఉపయోగించి మానవులు చేయలేని కఠినమైన విధులను నిర్వహించుకోవాలని లేని యెడల వాటి దుర్వినియోగం మానవాలికి ఎనలేని నష్టాలను తెచ్చిపెడుతందని వివరించారు. అనంతరం పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. మొదటి బహుమతి ప్రణయ్ , ద్వితీయ బహుమతి కార్తీక్ జేవేరియా, తృతీయ బహుమతి అభిషేక్ ,కాన్సోలేషన్ బహుమతి సాయితేజకు అందజేశారు. ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఫాదర్ విల్సన్, కళాశాల కరస్పాండెంట్ ఫాదర్ రాజేష్ ,కళాశాల అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తా



**ప్రజాపక్షం/నల్లగొండ( నకిరేకల్ ):** సర్పంచిగా గెలిపిస్తే గోరింకల పెల్లి గ్రామాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని గోరింకల పల్లి సర్పంచ్ అభ్యర్థి నర్సింగ్ ఎల్లయ్య గౌడ్ హామీ ఇచ్చారు. సర్పంచ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా శుక్రవారం నకిరేకల్ మండలం గోరింక ల పల్లి గ్రామంలో ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తనకు ఒకసారి అవకాశం ఇచ్చి గెలిపిస్తే గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరత గతి న పరిష్కరిస్తానని గ్రామంలో ప్రధాన సమస్య రోడ్లన్నీ ఇరుకుగా ఉండడంతో ప్రజల అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆ రోడ్లన్నీటిని సిసి రోడ్డుతో వెడల్పు చేస్తానని పేర్కొన్నారు. అదేవిధంగా తాగు నీటి సమస్యను కూడా పరిష్కరిస్తానని. గత 30, 40 సంవత్సరాల నుండి ఒడ్డరి కాలనీలో గుడిసెలు వేసుకున్న వారికి ఇళ్లపట్టాలి ఇప్పించి ఇల్లు నిర్మిస్తామని హామీ ఇచ్చారు. మర్రూరు ఎక్స్ రోడ్డు వద్ద ఉన్న కల్వర్టును శాశ్వతంగా కల్వర్టుగా నిర్వహిస్తామని తెలిపారు. అదేవిధంగా ఎమ్మెల్యే సహకారంతో ఎస్‌సి, బీసీ కమిటీ హాల్‌లను నిర్మిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు అభ్యర్థులు, కాంగ్రెస్ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు న్యాయం చేయాలి



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :**రాష్ట్ర ప్రభుత్వ హత్య, బూటకపు హామీలు ఇచ్చి బీసీలను వంచిస్తున్న ప్రభుత్వాలు ఇప్పటికైనా కళ్ళు తెరిచి బీసీలకు న్యాయం చేయాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు మిర్యాల యాదగిరి, జిల్లా అధ్యక్షులు దుడుకు లక్ష్మీనారాయణ డిమాండ్ చేశారు. ఈశ్వర చారి ఆత్మహత్య చేసుకుని అమరుడైనందుకు ప్రభుత్వానికి వ్యతిరేకంగా శుక్రవారం పట్టణంలోని గడియారం సెంటర్లో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గురువారం సాయంత్రం మల్కాజ్గిరి ప్రాంతానికి చెందిన సాయి ఈశ్వరచారి ఆత్మహత్యానికి పాల్పడి నేడు అమరుడు అయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం కార్యదర్శి గుండె వెంకటేశ్వర్లు,కోశాధికారి జేరిపోతుల రమేష్,పాల్ బాయ్ రవి, షణ్ముఖ చారి,గడ్డం శంకరయ్య,వీరమల్లు పాల్గొన్నారు.



## నామినేషన్ల ప్రక్రియ పరిశీలన

**ప్రజాపక్షం/చింతపల్లి :** స్థానిక సర్పంచ్ ఎన్నికలకు జరిగే నామినేషన్ ప్రక్రియను శుక్రవారం ఎన్నికల అబ్జర్వర్ కలెక్టర్ కొర్రా లక్ష్మి పరిశీలించారు. మండల కేంద్రలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎన్నికల క్లస్టర్‌ను కలెక్టర్ లక్ష్మి సందర్శించి ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు పలు సూచనలు చేశారు. తదనంతరం సాయిబాబా దేవాలయములో బాబాను దర్శించుకుని ఆశీర్వాదం పొందారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ కలెక్టర్ ను ఘనంగా సన్మానించి బాబా చిత్రపటాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఆర్డిఓ రమణారెడ్డి, జిల్లా పరిషత్ సిఇఒ, డిపిఓ, తహశీల్దార్, డిప్యూటీ తాసిల్దార్, ఆర్ ఐ, ఎన్నికల రిటర్నింగ్ అధికారి, ఆసిస్టంట్ రిటర్నింగ్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

## ఓటును అమ్మొద్దు .. అభివృద్ధిని మరవద్దు



**ప్రజాపక్షం/నూతనకల్ :** ఓటర్లు మద్యం, మాంసానికి అమ్ముడు పోయి ఓటును అమ్ముకోకూడదు అభివృద్ధిని మరువవద్దని సాంస్కృతిక సారధి జిల్లా అధ్యక్షులు పాలకుర్తి శ్రీకాంత్ కోరారు. శుక్రవారం మండలంలోని చిల్పకుంట్ల గ్రామంలో సాంస్కృతిక సారథి సూర్యాపేట జిల్లా కళాబృందంచే త్వరలో జరగబోయే గ్రామ పంచాయితీ ఎన్నికల నేపథ్యంలో కళాజాత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకొని గ్రామాన్ని అభివృద్ధి పథంలో నడిపించే అభ్యర్థిని ఎన్నుకోవాలని అన్నారు. పరిసరాల పరిశుభ్రత, సీజనల్ వ్యాధులపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారధి జిల్లా టీం లీడర్ పల్లెల లక్ష్మణ్, గంట బిక్షపతి, గడ్డం ఉదయ్, పల్లెల రాము, మాగి శంకర్, పాక ఉపేందర్ పాల్గొన్నారు.

## మోటకొండూర్ సర్పంచ్‌గా జయమ్మ నామినేషన్ దాఖలు



**ప్రజాపక్షం/మోటకొండూరు :** మోటకొండూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన సర్పంచ్ అభ్యర్థి భూమండ్ల జయమ్మ శ్రీనివాస్ శుక్రవారం నామినేషన్ దాఖలు చేశారు. ముందుగా మండల కేంద్రంలో కార్యకర్తలు, నాయకులతో కలిసి డప్పు చప్పుళ్లతో, కోలాటాలతో భారీ ర్యాలీగా గ్రామ పంచాయతీ కార్యాలయానికి వెళ్లి ఎన్నికల అధికారికి నామినేషన్ పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ సంక్షేమ పథకాలే పార్టీ అభ్యర్థులకు ప్రచార అస్త్రాలని ప్రజలు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను ఆశీర్వదించడానికి సిద్ధంగా ఉన్నారని అన్నారు. గ్రామ ప్రజలు ఆశీర్వదించి గెలిపించాలని కోరారు.

## నాగార్జునకు పరామర్శ



**ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ :** సిపిఎం నాయకులు పాలడుగు నాగార్జున కి గుండెపోటు రావడంతో పట్టణంలోని ఐకాన్ హాస్పిటల్ లో చికిత్స పొందుతుండగా శుక్రవారం నల్లగొండ మాజీ శాసన సభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి వారిని పరామర్శించి ఆస్పత్రి వైద్యులతో, మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితి గురించి తెలుసుకున్నారు. నాగార్జున త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆయన వెంట పట్టణ పార్టీ అధ్యక్షులు భువనగిరి దేవేందర్ మాజీ కౌన్సిలర్ రావుల శ్రీనివాసరెడ్డి కొండూరు సత్యనారాయణ,బొజ్జ వెంకన్న కోటయ్యలు తదితరులు వెంట ఉన్నారు.

## ఆధార్ అప్‌డేట్ సెంటర్ క్యాంప్

**ప్రజాపక్షం/తుర్కపల్లి** : తుర్కపల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో ఆధార్ నమోదు, అప్డేట్ సెంటర్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు, ఆధార్ అడ్రస్ చేంజ్, జిల్లా, రాష్ట్రం చిరునామా మార్చుకునే అవకాశం ఉంటుందని తుర్కపల్లి ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని క్యాంపు నిర్వాహకులు ఆపరేటర్ భూక్య గణేష్ కోరారు. కొత్త ఆధార్ కార్డు అప్లై చేసుకునే వారు మీసేవాలో బర్త్ సర్టిఫికేట్ తీసుకురావాలని, ఫోన్ నెంబర్ లింక్, స్పెల్లింగ్ మార్పుల కొరకు, బర్త్ సర్టిఫికెట్, రెసిడెన్సీ సర్టిఫికెట్ తేవాలని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ స్టేట్ నుండి తెలంగాణ స్టేట్ అడ్రస్ మార్చుకోవడానికి ఓటర్ ఐడి కార్డు ప్రూఫ్ వెంట తీసుకురావాలని తెలిపారు.

## ఏకగ్రీవ గ్రామ పంచాయతీలలో ఉప సర్పంచ్‌ల ఎన్నిక



**ప్రజాపక్షం/నార్కట్ పల్లి:** మండలం పరిధిలో స్థానిక సంస్థ ఎన్నికల్లో ఏకగ్రీవమైన గ్రామ పంచాయతీ లలో దాసరి గూడెం, శేరుబావి గూడెం గ్రామపంచాయతీ నందు ఉప సర్పంచ్ ల ఎన్నిక నిర్వహించారు. ఈ మేరకు దాసరిగూడెం ఉపసర్పంచ్‌గా పోలగోని జ్యోతి, శేరుబావి గూడెం ఉపసర్పంచ్ గా పబ్బతి రెడ్డి సంపత్ రెడ్డి లను ఎన్నుకున్నట్లు నార్కట్ పల్లి ఎంపీడీఓ ఉమేష్ కుమార్ తెలిపారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు బిసి గురుకుల విద్యార్థులు



**ప్రజాపక్షం/నందికొండ** :ఈనెల 6,7 తేదీలలో సికింద్రాబాద్ వెస్లీ బాలుర జూనియర్ కళాశాలలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ అండర్ 19 కో కో పోటీలకు నాగార్జునసాగర్ బీసీ గురుకుల పాఠశాలకు చెందిన విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైనట్టు ప్రిన్సిపల్ రవికుమార్ తెలిపారు.జూనియర్ కళాశాలకు చెందిన అనిల్,అఖిల్,పాఠశాల విద్యార్థులు బన్నీ, నరేందర్‌లు రాష్ట్రస్థాయిలో తమ పాఠశాల తరఫున ప్రాతినిధ్యం వహిస్తున్నట్లు ప్రిన్సిపాల్ తెలిపారు ఈ సందర్భంగా వ్యాయామ ఉపాధ్యాయులు జ్యోతి,అరుణ, నరసింహ రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను అభినందించారు.

## ప్రజాపాలన - ప్రజా విజయోత్సవాల బహిరంగ సభ

**ప్రజాపక్షం/దేవరకొండ;** దేవరకొండలో జరగనున్న ప్రజా పాలన ప్రజా విజయోత్సవాల బహిరంగ సభ శనివారం జరగనున్న సందర్భంగా సభ ప్రాంగణం, హెలిప్యాడ్ స్థల నిర్మాణం, ఇతర ఏర్పాట్లను దేవరకద్ర ఎంఎల్‌ఏ గవినోళ్ల మధుసూధన్‌రెడ్డి, అచ్చంపేట ఎంఎల్ఏ డా. వంశీకృష్ణలతో కలిసి శుక్రవారం దేవరకొండ ఎంఎల్‌ఏ నేనావత్ బాలునాయక్ పర్యవేక్షించారు.



# శ్రీనాథపురం సర్పంచ్ ఏకగ్రీవం



**ప్రజాపక్షం/హాలియా:** అనుముల మండలంలోని శ్రీనాథపురం గ్రామ పంచాయతీ జనరల్ మహిళ సర్పంచ్ గా మల్ రెడ్డి సీతమ్మ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. 2025 పంచాయతీ ఎన్నికల్లో శ్రీనాథపురం పంచాయతీ జనరల్ మహిళకు రిజర్వ్ అయింది. దీంతో ఇక్కడ జనరల్ మహిళ సర్పంచ్ అభ్యర్థిగా మల్ రెడ్డి సీతమ్మ, చిలిగిరెడ్డి అనంతలక్ష్మి లు నామినేషన్లు వేశారు. గ్రామంలో మొత్తం 8 వార్డులు ఉన్నాయి. వీటిలో నాలుగు వార్డులను కూడా గ్రామ పెద్దల సమక్షంలో మాట్లాడుకుని ఏకగ్రీవం చేసుకున్నారు. సర్పంచ్ అభ్యర్థులుగా సీతమ్మ తో పాటు అనంతలక్ష్మిలు నామినేషన్లు వేశారు. అయితే వీరిలో అనంతలక్ష్మి సర్పంచ్ అభ్యర్థిత్వం నుంచి శుక్రవారం తన నామినేషన్ను ఉపసంహరించుకుంది.దీంతో బరిలో ఉన్న సీతమ్మ ఏకగ్రీవ సర్పంచ్ గా ఎన్నికైనట్లు అధికారులు అధికారికంగా ప్రకటించుకున్నా మరే అభ్యర్థి పోటీలో లేకపోవడంతో మల్ రెడ్డి సీతమ్మ ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నికైనట్లు అధికారులు ప్రకటించడమే మిగిలింది. నేడు నామినేషన్ల ఉపసంహరణ తర్వాత ఏకగ్రీవ సర్పంచ్ అభ్యర్థి పేరును ప్రకటించనున్నట్లు తెలిసింది. మల్ రెడ్డి సీతమ్మ కాంగ్రెస్ అభ్యర్థిగా బరిలో నిలిచి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నిక కావడంపై కాంగ్రెస్ శ్రేణులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. తమ పార్టీ అభ్యర్థి ఏకగ్రీవ సర్పంచిగా ఎన్నిక కావడం పై మాజీ సీఎల్పి నేత కుందూరు జానారెడ్డి సీతమ్మకు అభినందనలు తెలిపారు.

# ఎల్లమ్మగూడెం బాధితులకు పరామర్శ



**ప్రజాపక్షం/నల్లగొండ (తిప్పర్తి):** మండలం ఎల్లమ్మగూడెం లో జరిగిన సంఘటనకు సంబంధించి తెలంగాణ బీసీ జనసభ పిలుపు మేరకు రాజారాం యాదవ్ నేతృత్వంలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి చాకలి ఐలమ్మ సంఘం ఫౌండర్ చైర్మన్ నాగిళ్ళ శంకర్ పాల్గొని బాధితులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సర్పంచ్‌గా నామినేషన్ వేసినటువంటి అభ్యర్థి నాగలక్ష్మి యాదగిరి ప్రచారానికి ఎన్నికల కమిషన్, ప్రభుత్వం తక్షణమే రక్షణ కల్పియాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా కిడ్నాప్ చేసి మూత్రం తాపించినటువంటి వారిని వెంటనే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని, కాంగ్రెస్ పార్టీ సర్పంచి అభ్యర్థి ని బర్తరఫ్ చేయాలన్నారు. బీసీలపై చిన్న చూపు చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం, రాహుల్ గాంధీ కామారెడ్డి డిక్లరేషన్ లో చెప్పిన ప్రకారం రిజర్వేషన్ అమలు చేయడంలో పూర్తిగా విఫలమయ్యారన్నారు. 42 రిజర్వేషన్లపై పెద్ద ఎత్తున ఉద్యమాలు జరుగుతుంటే ఒకపక్క బీసీలపై అగ్రవర్ణాల దాడులు మాత్రం ఆగట్లేదని ఎల్లమ్మగూడెంలో జరిగినటువంటి ఘటన చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా నిన్న తీన్మార్ మల్లన్న ఆఫీస్ ముందట బీసీ రిజర్వేషన్ల సాధనకై సాయి ఈశ్వర్ అనే యువకుడు పెట్రోల్ పోసుకొని ఆత్మహత్య చేసుకొని చనిపోవడం బాధాకరం అన్నారు. ప్రభుత్వం వెంటనే సాయిశ్వర్ కుటుంబానికి కోటి రూపాయలు ఎక్స్రేషియా ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ చైర్మన్ దూదిమట్ల బాలరాజు యాదవ్, యాదవ సంఘాలు,బీసీ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్లు భౌతికకాయానికి జానా నివాళి

**ప్రజాపక్షం/నిడమనూరు:** మండల పరిధి మారుపాక శివారు గోవింద్ అన్న గూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఎస్‌సి సెల్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు నర్సింగ్ వెంకటేశ్వర్లు (52)మృతదేహాన్ని శుక్రవారం సందర్శించిన మాజీ సిఎల్‌పి నాయకుడు కుందూరు జానారెడ్డి మృతదేహంపై పార్టీ కండువా కప్పి పూలదండ వేసి నివాళులర్పించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర్లు మృతి పార్టీకి తీరని లోటని చిన్న వయసులోనే రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందిన గొప్ప వ్యక్తిత్వం ఉన్న వ్యక్తి అని జానారెడ్డి కొనిఆడారు పార్టీ ఆయన కుటుంబానికి అన్నివేళలా ఆయన కుటుంబానికి అండగా ఉంటుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా తక్షణ సహాయంగా వెంకటేశ్వర్లు కుటుంబానికి జానారెడ్డి దహన సంస్కారాల కోసం 25 వేల రూపాయలను అందజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పున్న కైలాస్ నేత, నిడమనూరు మార్కెట్ చైర్మన్ అంకతి సత్యం, మాజీ జెడ్పిటిసి నందికొండ రామేశ్వరీ మట్టారెడ్డి, టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు ముంగి శివ మారయ్య, మండల పరిషత్ మాజీ ఉపాధ్యక్షుడు మేరెడ్డి వెంకటరెడ్డి, ఎడవల్లి వల్లపు రెడ్డి, సురుగురు చంద్రశేఖర్, రెడపాక బిక్షం, కోమటి అంజయ్య, పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## పోస్టల్ బ్యాలెట్‌తో ఓటు వినియోగం




**ప్రజాపక్షం/మోతె** : మండల పరిధిలోని 29 గ్రామాలలో ఉద్యోగం చేసే ఉద్యోగులందరూ ఎలక్షన్ డ్యూటీలో ఉన్న ప్రతి ఒక్కరు ఈనెల 7, 8, 9, 10 తేదీలలో పోస్టల్ బ్యాలెట్ కోసం ఎంపిడిఓ కార్యాలయంలో దరఖాస్తు చేసుకోవాలని మండల ఎన్నికల అధికారి టి ఆంజనేయులు తెలిపారు. పోస్టల్ బ్యాలెట్‌కు అవసరమైన పత్రాలను ఎంపిడిఓ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు. పోస్టల్ బ్యాలెట్ అప్లికేషన్ పారం, ఓటర్ ప్రకటన ఫారం (గెజిటెడ్ అధికారి సంతకంతో), ఎన్నికల డ్యూటీ ఆర్డర్ జిరాక్స్, ఓటర్ ఐడి కార్డు జిరాక్స్, వార్డు నెంబర్ సీరియల్ నెంబర్‌తో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సమర్పించాలని కోరారు.



## దివ్యాంగులకు ఉపాధి కల్పనపై శిక్షణ

**ప్రజాపక్షం/పెన్‌పహాడ్** ః దివ్యాంగులకు స్వయం ఉపాధి కల్పనపై డాక్టర్ రెడ్డీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని సత్య గార్డెన్ ఫంక్షన్ హాల్‌లో ఒక్కరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ తెలంగాణ రాష్ట్ర మేనేజర్ సాయితేజ మాట్లాడుతూ దివ్యాంగుల అభివృద్ధి లక్ష్యంగా తమ సంస్థ సహకారం అందిస్తుందన్నారు. సమాజంలో దివ్యాంగులు తమ స్వయం శక్తిపై ఎదిగి ఇతరులపై ఆధార పడకుండా ఉండాలనే ఉద్దేశంతో సబ్సిడితో కూడిన యూనిట్లను మంజూరి చేస్తున్నట్లు తెలిపారు. అనంతరం దివ్యాంగులకు సంబంధించిన యూనిట్ మంజూరు పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మిర్యాలగూడ క్లస్టర్ కోఆర్డినేటర్ ఓంప్రకాష్, సూర్యాపేట క్లస్టర్ కోఆర్డినేటర్ సట్ట మహేష్ పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు

**ప్రజాపక్షం/వేములపల్లి:** ఈనెల 14న జరగనున్న స్థానిక ఎన్నికల సందర్భంగా డబ్బు మద్యం పంచిన చట్టరీత్యా నేరమని సీఐ ప్రసాద్ అన్నారు శుక్రవారం మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ప్రాంగణంలో ఎన్నికలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిఐ ప్రసాద్ మాట్లాడుతూ స్థానిక సంస్థల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ప్రజల సహకరించాలన్నారు.

## ఏకగ్రీవ సర్పంచ్‌గా ఎడ్ల వెంకట్ రెడ్డి



**ప్రజాపక్షం/భువనగిరి రూరల్** : భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్‌గా ఎడ్ల వెంకట్ రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ సందర్భంగా భువనగిరి మాజీ ఎమ్మెల్యే ఫైళ్ల శేఖర్ రెడ్డి భువనగిరిలోని బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో ఎడ్ల వెంకట్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

### బిఎన్ తిమ్మాపురం గ్రామ సర్పంచ్ ఏకగ్రీవం?

భువనగిరి మండలంలోని బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన సర్పంచ్ పదవికి ఎడ్ల వెంకట్‌రెడ్డి ఏకగ్రీవం అయ్యారు. ఈ నెల 14న రెండో విడతలో ఎన్నికలు జరగనున్న ఈ గ్రామంలో ఈనెల 6వ తేదిన ఉపసంహరణకు తుది గడువు ఉంది. కాగా సర్పంచ్ పదవి కోసం గ్రామంలో మొత్తం 5 నామినేషన్లు దాఖలయ్యాయి. ఇందులో ఎడ్ల వెంకట్‌రెడ్డితో పాటు మరో నలుగురు అభ్యర్థులు ఉన్నారు. సర్పంచ్ పదవికోసం నామినేషన్ వేసిన అభ్యర్థుల మధ్య ఉప సర్పంచ్ ఎన్నిక విషయంలో కుదిరిన అంగీకారం మేరకు ఎడ్ల వెంకట్‌రెడ్డిని సర్పంచ్‌గా ఏకగ్రీవం చేసినట్లు సమాచారం. ఉప సర్పంచ్ ఎన్నిక కోసం వారి మధ్య కుదిరిన అంగీకారం ప్రకారం శుక్రవారం రాత్రి వరకు 3వార్డులను ఏకగ్రీవం చేసినట్లు సమాచారం.

## మండలంలో 405 నామినేషన్ల దాఖలు

**ప్రజాపక్షం/మోటకొండూర్** : మోటకొండూరు మండలంలో రెండవ సాధారణ గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికల్లో భాగంగా ఈనెల 03, 04, 05 తేదీల్లో మూడు రోజులు పాటు నామినేషన్లు దాఖలైనట్లు ఎంపీడీవో ఇందిర తెలిపారు. ఆమె మాట్లాడుతూ మండలంలో 20 గ్రామపంచాయతీ సర్పంచులకు గాను 87 నామినేషన్లు, 170 వార్డు మెంబర్లకు గాను 318 నామినేషన్లు వచ్చినట్లు తెలిపారు. ఆన్ లైన్ ప్రక్రియ కొనసాగుతుందని తెలిపారు.

## బిఆర్ఎస్ కైవసం చేసుకుంటుంది

**ప్రజాపక్షం/మోటకొండూరు** :ఆలేరు నియోజకవర్గంలో గ్రామపంచాయతీ సర్పంచ్ ఎన్నికలలో అన్ని గ్రామపంచాయతీలు బిఆర్ఎస్ పార్టీ కైవసం చేసుకుంటుందని మాజీ డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి అన్నారు. ఆయన శుక్రవారం మోటకొండూరు మండల కేంద్రంలో ఎన్నికల నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. మోటకొండూరు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి వడ్డేబోయిన శ్రీలత నామినేషన్ పత్రాలు అందజేశారు.